క్లుప్తంగా

గుంతల పూడ్చివేత

నూతనకల్ : మండల కేంద్రం నుంచి చిల్పకుంట్ల రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చడం కోసం ఎమ్మెల్యే మందుల సామేల్ నిధులను అందజేశారు. దీంతో ఆదివారం స్థానిక నాయకులు గుంతలను పూడ్చే పనులు చేయించారు. టిప్పర్ల ద్వారా కంకర పొడితో గుంతలను పూడ్చి తాత్కాలికంగా ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా చేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తుల నాగమల్లు, పంతం వెంకన్న, రవి, బత్తుల సురేష్, మల్లయ్య, నాగయ్య, శ్రీరాములు, వెంకటనర్సు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

తిరుమలగిరి : మండలం రజక యువజన కమిటీని రజక సంఘం అధ్యక్షుడు పులిమామిడి సోమన్న ఆధ్వర్యంలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆమనగంటి వెంకటేష్, ఉపాధ్యక్షుడిగా పులిమామిడి నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా దామెర నరేష్, కోశాధికారిగా మహేష్, ప్రచార కార్యదర్శిగా రాము, సహాయ ప్రచార కార్యదర్శిగా కృష్ణ, గౌరవ అధ్యక్షుడిగా నరేష్ ఎన్నికయ్యారు.

రూ.20వేలు ఆర్థికసాయం



ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

అర్వపల్లి : మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమానుల సంఘం సభ్యుడు ఉప్పల అనిల్‌కుమార్ ఇటీవల బైక్ ప్రమాదంలో మృతిచెందాడు. ఆదివారం మృతుడి కుటుంబీకులను గ్రామ ట్రాక్టర్ యజమానుల సంఘం ఆధ్వర్యంలో పరామర్శించి రూ.20 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ఉయ్యాల రవి, ఉపాధ్యక్షుడు దిర్శనపు రాజేష్, ఉప్పల లింగరాజు, బాసాని ఉప్పలయ్య, కూరాకుల యుగేందర్, యూనియన్‌సభ్యులు పాల్గొన్నారు.

ఇళ్ల పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న నాయకులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ తొందరగా ఇళ్లు నిర్మించుకోవాలని లబ్ధిదారులను కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జొన్నలగడ్డ సుధాకర్, కాంగ్రెస్ నాయకులు వజ్జె చినవీరయ్య, రమావత్ శంకర్, దోరెపల్లి మధు, మాగి స్వామి, కట్ల సైదమ్మ, బయ్య భద్రమ్మ, సాంస్కృతిక సారథి జిల్లా కళాకారుడు మేడిపల్లి వేణు, ఫక్రుద్దీన్, మైబూ, గ్రామస్తులు పాల్గొన్నారు.

రేబిస్ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలి



కుక్కలకు రేబిస్ టీకాలు వేస్తున్న మండల పశువైద్యాధికారి అనంతుల వెంకన్న

పెన్‌పహాడ్ : జంతు ప్రేమికులు రేబిస్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాధికారి అనంతుల వెంకన్న అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేశారు. కుక్క కాటును నిర్లక్ష్యం చేయకూడదని అన్నారు. ప్రతి పెంపుడు కుక్కకు విధిగా టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రలు నగేష్, సైదులు, మహబూబ్‌అలీ పాల్గొన్నారు.

వృత్తి విద్యతో ఉపాధి

మునగాల: ఇంటర్ విద్యతో పాటు వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ పొందితే భవిష్యత్‌లో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయిని స్థానిక తెలంగాణ ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్ బూర సైదయ్య గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన స్థానికంగా మాట్లాడారు. జూనియర్ కళాశాలకు చెందిన ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తెలంగాణ సర్వ శిక్షా అభియాన్‌లో భాగంగా మల్టీమీడియా, ఎంటర్‌టైన్‌మెంట్, హెల్త్‌కేర్ కోర్సు, ఫొటోగ్రఫీ విభాగాల్లో పది రోజుల పాటు ఉచితంగా ఒకేషనల్ కోర్సు శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు.



మునగాలలో ఫొటోగ్రఫీలో శిక్షణ పొందుతున్న మోడల్‌స్కూల్ విద్యార్థులు

శ్రీమహాచండీ దేవిగా దుర్గామాత



సూర్యాపేట : పూజలు నిర్వహిస్తున్న భక్తులు



తిరుమలగిరిలో పూజల్లో పాల్గొన్న భక్తులు



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో పూజలు..

సూర్యాపేట : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఏడవ రోజు పట్టణంలోని శ్రీ సంతోషిమాత ఆలయంలో అమ్మవారు శ్రీమహా చండీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా చండీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకుడు బట్టారం వంశీకృష్ణశర్మ, ఆలయం అధ్యక్ష, కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త, బ్రాహ్మణపల్లి మురళీధర్, ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్, ఉపాధ్యక్షుడు నరేంద్రుని విద్యాసాగర్ రావు, బెలిదే అశోక్, పబ్బా ప్రకాశరావు, దేవరశెట్టి సోమయ్య, బ్రాహ్మణపల్లి సంతోష్ కుమార్, దేవరశెట్టి శ్రీకాంత్, భక్తులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గామాత బుధవారం చండీ మాత అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక తెలంగాణ చౌరస్తాలోని మండపం వద్ద నిర్వాహకులు అన్నదానం ఏర్పాటు చేశారు.

దుర్గాదేవి వద్ద పూజలు, అన్నదానం

అర్వపల్లి : దేవీ శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా జాజిరెడ్డిగూడెంలోని ఎస్సీకాలనీలో దుర్గామాత విగ్రహం వద్ద కాంగ్రెస్ జిల్లా నాయకుడు గుడిపల్లి మధుకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు దాసరి సోమయ్య పూజలు చేశారు. కోడూరులో కాంగ్రెస్ నాయకుడు సంగు జానయ్యను నిర్వాహకులు సన్మానించారు. రామన్నగూడెంలో పూజలు చేశారు. వివిధ గ్రామాల్లో అన్నదాన కార్యక్రమం జరిపారు. ఆయా కార్యక్రమాల్లో నిర్వాహకులు రాంబాబు, విజయ్, శివ, మధు, శ్రీను, ఆర్య, సర్దార్, బన్ని, నిరంజన్, కుమార్, నిఖిల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



తిరుమలగిరిలో అన్నదానం చేస్తున్న మార్కెట్ చైర్‌పర్సన్ స్రవంతి, నిర్వాహకులు

మద్దిరాల : మండల పరిధిలోని గ్రామాలలో భక్తులు దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను వైభవంగా జరుపుతున్నారు. అమ్మవారు ఆదివారం మహాచండీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుక్కడం గ్రామంలో సూర్యాపేట శ్రీకమల హాస్పిటల్ నిర్వాహకుడు బొలగాని భిక్షపతి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వరదరాజు కన్నయ్య, వల్లపు శ్రీనివాస్‌యాదవ్, జలగం అచ్చయ్య గౌడ్, భక్తులు నర్సయ్య, యాకయ్య, నరేష్, చిరంజీవి, కాశీం, లింగయ్య, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని అనంతారం గ్రామంలోని దుబ్బగూడెంలో దుర్గామాత యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహం వద్ద ఆదివారం సూర్యాపేట ఆర్‌కే హాస్పిటల్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కే హాస్పిటల్ సిబ్బంది, దుర్గామాత యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ దైవభక్తిని అలవర్చుకోవాలి

నాగారం : ప్రతి ఒక్కరూ దైవ భక్తిని అలవర్చుకోవాలని కాంగ్రెస్ జిల్లా నాయకుడు సుంకరి జానార్దన్ అన్నారు. ఆదివారం వర్ధమానుకోట, మాచిరెడ్డిపల్లి గ్రామాల్లో దుర్గామాత విగ్రహాల వద్ద పూజలు నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి వెంకట్‌రెడ్డి, యలకమంటి సోమయ్య, చిత్తలూరి యాదగిరి, ఎల్లయ్య, వెంకన్న, నాతి శ్రీనివాస్, మాద స్వామి, మల్లేష్, భద్రయ్య, ఆంజయ్య, శ్రీను, యాకన్న, శోభన్, మహేందర్, భక్తులు, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



మద్దిరాల : కుక్కడం గ్రామంలో అన్నదానం..



పెన్‌పహాడ్ : అనంతారంలో అన్నదానం..



నాగారం : మాచిరెడ్డిపల్లిలో పూజలు..

డిప్యూటీ కలెక్టర్‌గా కొత్తపల్లి ఖుషీల్



కొత్తపల్లి ఖుషీల్

సూర్యాపేట అర్బన్ : సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన కొత్తపల్లి ఖుషీల్ టీజీపీఎస్సీ ఇటీవల ప్రకటించిన గ్రూపు–1 ఫలితాల్లో జనరల్ ర్యాంకింగ్‌లో తెలంగాణ స్టేట్ 63వ ర్యాంకు, రిజర్వేషన్ కేటగిరీలో స్టేట్ 3వ ర్యాంక్ సాధించాడు. అతడు శనివారం సాయంత్రం హైదరాబాద్ శిల్పకళా వేదికలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ములుగు జిల్లా డిప్యూటీ కలెక్టర్‌గా నియామకపత్రం అందుకున్నాడు. సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్‌లో జాయినింగ్ రిపోర్టు ఇవ్వనున్నట్లు ఖుషీల్ తెలిపారు. ఖుషీల్ గతంలో ఇన్కమ్ టాక్స్ అసిస్టెంట్, సెంట్రల్ పోలీస్ అసిస్టెంట్ కమాండెంట్ (డీఎస్పీ)తో పాటు మిలిటరీ ఆఫీసర్‌గా ఉద్యోగాలు సాధించాడు. సివిల్స్ సాధించి పేద ప్రజలకు సేవ చేయడమే తన జీవిత ఆశయమని ఖుషీల్ తెలిపారు. అతడి తండ్రి కొత్తపల్లి శివకుమార్ సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శిగా, తల్లి కొత్తపల్లి రేణుక ప్రగతిశీల మహిళా సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శిగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తూ.. పేదలకు సేవలు అందిస్తున్నారు.

గ్రూప్-2 ఉద్యోగాలకు ఎంపిక



భాషపంగు శివాజీ



సంపతి నరేష్

ఆత్మకూర్ (ఎస్) : టీజీపీఎస్సీ ఆదివారం విడుదల చేసిన ఫలితాల్లో మండల పరిధిలోని బొప్పారం గ్రామానికి చెందిన భాషపంగు లింగయ్య, కనకమ్మల కుమారుడు శివాజీ గ్రూప్ –2 ఉద్యోగం సాధించాడు. అతడు ఇది వరకే ఢిల్లీ సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తుది పరీక్షకు ఎంపికయ్యాడు. తెలంగాణలో సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగం, మున్సిపల్ డిపార్ట్‌మెంట్‌లో గ్రూప్ –4 ఉద్యోగాలు సాధించాడు. శివాజీ గ్రూప్ –2 ఉద్యోగం సాధించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఏసీటీఓగా ఫణిగిరి వాసి ఎంపిక

నాగారం: గ్రూప్–2 పరీక్ష ఫలితాల్లో మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన సంపతి నరేష్ అసిస్టెంట్ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ (ఏసీటీఓ)గా ఎంపికయ్యాడు. అతడు తన మొదటి ప్రయత్నంలోనే గ్రూప్–2 పరీక్షలో ప్రతిభ కనబరిచి ఏసీటీఓగా ఎంపికయ్యాడు. దీంతో అతడి కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్తులు హర్షంవ్యక్తం చేశారు.

ఘనంగా భగత్‌సింగ్ జయంతి వేడుకలు



భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న పూర్వ మిత్ర మండలి సభ్యులు

సూర్యాపేట : స్వాతంత్య్ర సమరయోధుడు భగత్ సింగ్ జయంతిని సూర్యాపేట పూర్వ మిత్ర మండలి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షుడు నల్లగుంట్ల అయోధ్య మాట్లాడారు. భగత్ సింగ్ అమరత్వంతో యావత్ భారతావనికి బ్రిటిష్ ముష్కర పాలన నుంచి విముక్తి లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బయ్యా మల్లికార్జున్, ఉపాధ్యక్షులు నల్లపాటి అప్పారావు, కార్యదర్శులు తన్నీరు యాదగిరి, షేక్ సైదులు, వీర్లపాటి వెంకన్న, చంద్రమౌళి, దేవత్ కిషన్ నాయక్, బోళ్ల సోమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సూర్యక్షేత్రంలో సౌరహోమం, పూజలు



సూర్యక్షేత్రంలో పూజలు చేస్తున్న భక్తులు

అర్వపల్లి : తిమ్మాపురంలోని అఖండజ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఉషాపద్మిని చాయాసమేత సూర్యనారాయణస్వామిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు జరిపారు. అనంతరం యజ్ఞశాలలో మహా సౌర హోమం నిర్వహించారు. అలాగే క్షేత్ర ఆవరణలోని కార్యసిద్ధి వీరహనుమాన్, శ్రీరామకోటి స్థూపాలను కూడా భక్తులు దర్శించుకున్నారు. కాగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. స్వామి క్షేత్రానికి తరలివచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ కార్యక్రమంలో కాకులారపు రజిత, గణపురం నరేష్, కర్నాటి నాగేశ్వర్‌రావు, కె.సత్యనారాయణ, ఇంద్రారెడ్డి, యాదగిరి, బెలిదె లక్ష్మయ్య పాల్గొన్నారు.

కొబ్బరికాయల ధరలపై గ్రామస్తుల ఆగ్రహం



ఈఓతో మాట్లాడుతున్న గ్రామస్తులు

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని నెమ్మికల్ దండుమైసమ్మ ఆలయం వద్ద నిబంధనలకు విరుద్ధంగా కొబ్బరికాయలను అధిక ధరలకు విక్రయించడంపై ఆ గ్రామస్తులు ఆదివారం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు దేవాలయంలో ఆలయ ఈఓ జయరామయ్యతో చర్చించారు. గత 15 రోజులుగా కొబ్బరికాయల కాంట్రాక్టర్ దండు మైసమ్మ ఆలయం వద్ద చిల్లర దుకాణాలకు రూ.30లకు ఇవ్వాల్సిన కొబ్బరికాయలను రూ.40కి అమ్ముతున్నాడని తెలిపారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ కాంట్రాక్టర్ అదేవిధంగా వసూలు చేయడంపై గ్రామస్తులు ఈఓ జయరామయ్యను నిలదీశారు. కొబ్బరికాయల కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం తగదని అన్నారు. ఈ విషయమై ఈఓను వివరణ కోరగా.. అధిక ధరలకు కొబ్బరికాయల అమ్మకంపై ఇప్పటికే కాంట్రాక్టర్‌కు నోటీసులు ఇచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపగాని సత్యం, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరబోయిన వెంకన్న, వార్డ్ మెంబర్లు కల్లెపల్లి కరుణాకర్, గోలి కరుణాకర్, యడవెల్లి మధు, బుడిగే సైదులు, రామనర్సు, బొప్పని రేణుక, మహేష్ గణేశ్ నాగరాజు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు

నాగారం : జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్లను అధికారులు ఖరారు చేశారు. మండలంలో మొత్తం 14 గ్రామపంచాయతీ(సర్పంచ్), 132 వార్డులకు, 8 ఎంపీటీసీ స్థానాలకు, 1 జెడ్పీటీసీ స్థానానికి రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. మండలంలో జెడ్పీటీసీ–బీసీ జనరల్, ఎంపీపీ బీసీ– మహిళ ఖరారు చేశారు.

సర్పంచ్‌ల రిజర్వేషన్లు..

డి.కొత్తపల్లి ఎస్సీ మహిళ, ఈటూరు బీసీ జనరల్, లక్ష్మాపురం ఎస్టీ జనరల్, మాచిరెడ్డిపల్లి ఎస్సీ జనరల్, మామిడిపల్లి బీసీ జనరల్, నాగారం జనరల్, నాగారంబంగ్లా బీసీ మహిళ, నర్సింహులగూడెం బీసీ మహిళ, ఫణిగిరి ఎస్సీ మహిళ, పసునూర్ జనరల్ మహిళ, పస్తాల బీసీ మహిళ, పేరబోయినగూడెం ఎస్సీ జనరల్, శాంతినగర్ జనరల్, వర్ధమానుకోట బీసీ జనరల్‌గా ఖరారు అయ్యాయి.

ఎంపీటీసీ రిజర్వేషన్లు ఇలా..

మండలంలో 8 ఎంపీటీసీ స్థానాలు ఉండగా వీటిలో డి.కొత్తపల్లి బీసీ జనరల్, పస్తాల జనరల్ మహిళ, వర్ధమానుకోట–1 జనరల్, వర్ధమానుకోట–2 ఎస్సీ జనరల్, ఈటూరు ఎస్సీ మహిళ, నాగారం బీసీ మహిళ, ఫణిగిరి బీసీ జనరల్, పసునూర్ జనరల్ స్థానాలు ఖరారు అయ్యాయి.

తిరుమలగిరి మండలంలో ఇలా..

తిరుమలగిరి : తిరుమలగిరి మండలంలో ఎంపీటీసీల రిజర్వేషన్లు.. 1.గుండెపురి(బీసీ జనరల్) 2. జలాల్పురం(బీసీ జనరల్) 3. మామిడాల (ఎస్టీ జనరల్) 4. తాటిపాముల (బీసీ ఉమెన్) 5.తొండ (ఎస్సీ జనరల్)6.వెలిశాల (ఎస్టీ ఉమెన్)

సర్పంచ్‌ల రిజర్వేషన్లు..

1. తాటిపాముల (బీసీ జనరల్) 2. తొండ (ఎస్సీ ఉమెన్) 3. వెలిశాల (జనరల్) 4.గుండెపురి (ఎస్సీ జనరల్) 5.మామిడాల (బీసీ ఉమెన్) 6. జలాల్పురం (బీసీ ఉమెన్) 7. బండ్లపల్లి (బీసీ జనరల్) 8. రాఘవపురం(ఎస్టీ జనరల్) 9. చింతలకుంట తండా (జనరల్ ఉమెన్) 10.కోక్య తండా(ఎస్టీ జనరల్) 11.రాజ నాయక్ తండా (ఎస్టీ జనరల్) 12. కేఆర్‌కే తండా(ఎస్టీ ఉమెన్) 13.మొండి చింత తండా(ఎస్టీ ఉమెన్) 14. ఎంకే తండా(ఎస్టీ ఉమెన్)15. సిద్ధి సముద్రం(ఎస్టీ జనరల్.) 16.కోట్య తండా(ఎస్టీ జనరల్).

తుంగతుర్తి నియోజకవర్గంలో ఇలా..

జెడ్పీటీసీ రిజర్వేషన్లు.. 1.తుంగతుర్తి (ఎస్టీ జనరల్) 2.తిరుమలగిరి(ఎస్టీ జనరల్) 3. నూతనకల్ (ఎస్సీ ఉమెన్) 4.మద్దిరాల(ఎస్సీ జనరల్) 5. నాగారం (బీసీ జనరల్) 6.జాజిరెడ్డిగూడెం(జనరల్). ఎంపీపీలు ఇలా.. 1.తుంగతుర్తి(ఎస్టీ ఉమెన్) 2.తిరుమలగిరి(ఎస్టీ జనరల్) 3.నూతనకల్ (ఎస్సీ జనరల్) 4.మద్దిరాల (జనరల్) 5.నాగారం(బీసీ ఉమెన్) 6.జాజిరెడ్డిగూడెం(జనరల్).

ఉద్యోగ విరమణ సన్మానం

పెన్‌పహాడ్ : విధి నిర్వహణలో ప్రజలకు సేవలందించిన వారిని ప్రజలు ఎల్లప్పుడు గుర్తుంచుకుంటారని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ చంద్రశేఖర్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీహెచ్‌ఓగా విధులు నిర్వహిస్తున్న తోట అనంతలక్ష్మి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతలక్ష్మిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జాక్సన్‌విల్లెలో బతుకమ్మ సందడి



అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రం జాక్సన్ విల్లెలో శనివారం సాయంత్రం తెలుగు అసోసియేషన్ ఆఫ్ జాక్సన్ విల్లే ఏరియా (తాజా) ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో నల్లగొండ, సూర్యాపేట జిల్లాలకు చెందిన తెలుగువారు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నూతనకల్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

నూతనకల్: మండల పరిధిలోని తాళ్లసింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003–2004 విద్యా సంవత్సరం పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారంతా ఒకరికొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

చివ్వెంల : మండల పరిధిలోని బి.చందుపట్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1985–86 విద్యాసంవత్సరం పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా తమ కుటుంబ సభ్యులను పరిచయం చేసుకుని, సాయంత్రం వరకు ఆటా పాటలతో గడిపారు. అనంతరం తమ చిన్ననాటి ఉపాధ్యాయులు జానకి రామరెడ్డి, రామకిషన్‌రావు, లక్ష్మారెడ్డి, అంజయ్య, గునగంటి వెంకన్నలను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిమ్మ భాస్కర్, కోణకంచి వెంకటేశ్వర్లు, పగిడిమర్రి శ్రీను, పూర్ణచందర్, వెంకన్న, ఏడుకొండలు, గుర్వయ్య, సత్యనారాయణ, శోభన్, ఎం.శ్రీనివాస్‌రావు, సురేష్‌రెడ్డి, దేవయ్య, అంజయ్య, సీతయ్య, జాను, మల్సూర్, వెంకట్ రెడ్డి, ఉమ, పార్వతి, విజయ, రాజ మల్లయ్య, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.



చివ్వెంల : బి.చందుపట్ల పాఠశాలలో ఉపాధ్యాయులతో పూర్వవిద్యార్థులు

చట్టాలపై కార్మికులకు అవగాహన

పాలకవీడు : చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి సమస్య ఎదురైనా తక్షణమే పోలీసులను సంప్రదించాలని సీఐ చరమందరాజు అన్నారు. ఆదివారం పాలకవీడు మండలం రావిపహాడ్ గ్రామ పరిధిలోని డెక్కన్ సిమెంట్ పరిశ్రమలోని లేబర్ కాలనీలో కార్మికులకు పోలీస్ ప్రజా భరోసా ద్వారా చట్టాలపై అవగాహన కల్పించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే 100కు ఫోన్ చేయాలన్నారు. యువత, కార్మికులు మత్తు పదార్థాలకు బానిస కావొద్దని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. సీఐ వెంట పాలకవీడు ఎస్‌ఐ ఆర్ కోటేష్, నేరేడుచర్ల ఎస్‌ఐ రవీందర్, గరిడేపల్లి ఎస్‌ఐ నరేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో ఆలయ అభివృద్ధి



హనుమాన్ మండప నిర్మాణ పనులను పరిశీలిస్తున్న చైర్మన్, నాయకులు

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో దాతల సహకారంతో రూ.25లక్షలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు డీసీసీ ఉపాధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది దరూరి యోగానందచారి, దేవస్థాన చైర్మన్ అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి తెలిపారు. అర్వపల్లి దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆదివారం పరిశీలించారు. హైదరాబాద్‌కు చెందిన దాత రుద్రంగి కిరణ్‌కుమార్ రూ.10లక్షలతో హనుమాన్ మండపం, ఎన్ఆర్ఐలు డాక్టర్ యోగానంద్, డాక్టర్ నర్సింహారావు సోదరులు రూ.15 లక్షలతో తిరుకల్యాణ మండప పనులను చేపడుతున్నట్లు చెప్పారు. హనుమాన్ మండపంలో లైట్లు, ఫ్యాన్లను బిగించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మొరపాక సత్యం, దేవస్థాన డైరెక్టర్లు జేరుపోతుల సోమయ్య, బీరవోలు శ్రీధర్‌రెడ్డి, బింగి కృష్ణమూర్తి, బాషపోలు శ్రీను, కుంటిగొర్ల శ్రీను, మేకల సత్యనారాయణ, గోపాల్, కృష్ణ, అంకిరెడ్డి యాదగిరి పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

తిరుమలగిరి : ప్రపంచ కార్మిక సంఘం ఆవిర్భావ సభ పోస్టర్లను బుధవారం స్థానిక తెలంగాణ చౌరస్తాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుద్దాల నాగరాజు మాట్లాడారు. కేంద్రంలో మూడుసార్లు అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల అనుకూల విధానాలను ముందుకు తీసుకెళ్తోందని విమర్శించారు. లక్షల కోట్ల రూపాయలు దోచుకున్న ఆదాని, అంబానీలకు రుణాలు మాఫీ చేశారని తెలిపారు. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. అక్టోబర్ 12న జరిగే ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ వనగండ్ల సాయి, వి.వెంకటేష్, నాగేందర్, సారయ్య, వెంకటేశ్వర్లు, ముత్తమ్మ, సతీష్ పాల్గొన్నారు.

ఆశయసాధనకు కృషి చేయాలి

నాగారం : సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు వేముల పెద లింగయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షుడు సంపేట కాశయ్య అన్నారు. ఆదివారం డి.కొత్తపల్లిలో వేముల పెద లింగయ్య వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపం వద్ద జెండాను ఆవిష్కరించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యానాల చంద్రారెడ్డి నాయకత్వంలో వేముల పెద లింగయ్య పేద ప్రజల కోసం అనేక ఉద్యమాలు చేశారని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు బయ్యం పెద్ద లింగయ్య, వేముల అవిలయ్య, కాసం వీరయ్య, వయ్య జానయ్య, మరిపల్లి సాయిలు, మరిపల్లి మల్లయ్య, కొండ నాగరాజు, కడారి సైదులు, కొత్తపల్లి ఎల్లయ్య, సంజీవ, ఏనుగుల లింగస్వామి, వేముల సురేష్, బాషబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు

వట్టె జానయ్యయాదవ్ జన్మదిన వేడుకలు



సూర్యాపేట జిల్లా కేంద్రంలో కేక్ కట్ చేస్తున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు

సూర్యాపేట : తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ వట్టె జానయ్యయాదవ్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని వాణిజ్య భవన్ సెంటర్‌లో కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అదే విధంగా దురాజ్‌పల్లి శ్రీ లింగమంతుల స్వామి ఆలయం, సూర్యాపేట మండలం పెద్దమ్మ తల్లి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌పీ నాయకులు కుంభం వెంకన్న, బొల్లెద్దు సైదులు, వల్లాల సైదులు, ఉప్పల మల్లయ్యయాదవ్, ఆవుల అంజయ్య, అలగపల్లి సైదులు, పెద్దబోయిన జానకిరాములు, ముక్కాల సుమన్, గిరి, లింగాల సైదులు, జానయ్య, మంద లింగరాజు, వెంకన్న, వల్లాల బుచ్చయ్య, నరిగే అన్వేష్, వెంకటేశ్వర్లు, యువకులు పాల్గొన్నారు.

సర్పంచ్ స్థానం ఎస్సీకి కేటాయించాలి

నడిగూడెం : మండల పరిధిలోని సిరిపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానాన్ని ఎస్సీలకు కేటాయించాలని కోరుతూ.. పలువురు దళిత నాయకులు ఆదివారం కోదాడలో ఆర్డీఓ సూర్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. సిరిపురం గ్రామ పంచాయతీ ఏర్పాటైన నాటి నుంచి నేటి వరకు ఎస్సీ రిజర్వు కాలేదన్నారు. గ్రామంలో అత్యధికంగా ఎస్సీలు ఉన్నట్లు ఆర్డీఓకు వివరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో కొత్తపల్లి తిరపయ్య, రమేష్, కోటయ్య, సత్యం, వెంకటేశ్వర్లు, గోపయ్య, సుధాకర్ ఉన్నారు.